క్లుప్తంగా

అభివృద్ధి ప్రణాళికపై గ్రామసభలు



గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

బెల్లంపల్లిరూరల్: మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో 2024–25 సంవత్సరంలో గ్రామ పంచాయతీల్లో చేపట్టే అభివృద్ధి పనుల ప్రణాళికలు చేపట్టారు. మండలంలోని బుధాకుర్ధు, చాకేపల్లి, అంకుశం, కన్నాల, దుగ్నెపల్లి గ్రామాల్లో రెండు టీమ్‌లు గ్రామసభలు నిర్వహించి గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించారు. కావాల్సిన నిధుల గురించి సమీక్షించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీడీవో రాజేందర్, సర్పంచ్‌లు కృష్ణమూర్తి, సురేష్, రాజమొగిళి, ఎంపీటీసీ మహేందర్, ఎంపీవో శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఏ.ఈ విష్ణు కృమార్, ఏపీవో ఏస్తర్ డివడ్, ఇతరశాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపు సమీక్ష సమావేశం

బెల్లంపల్లి: అసెంబ్లీ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వ శాఖల అధికారులతో ఈ నెల 18న సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఆర్డీవో హరికృష్ణ తెలిపారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఉదయం 11 గంటలకు సమీక్ష జరుగుతుందని తెలిపారు. 18ప్రభుత్వ శాఖల అధికారులు సమావేశానికి హాజరు కావాలని కోరారు.

క్రీడామైదానం కోసం భూమి కేటాయించాలి

భీమారం: మండల కేంద్రంలో ఆటలు ఆడుకునేందుకు క్రీడా మైదానం కోసం భూమి కేటాయించాలని యువకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని అయితే గ్రామాలకు వచ్చే సరికి వారికి సరైన సదుపాయాలు లేక ఆటల్లో వెనుక పడుతున్నారన్నారు. క్రీడా మైదానం అందరికీ అందుబాటులో ఉండే ప్రాంతంలో ఏర్పాటు చేస్తే క్రీడాకారులతో పాటు మార్నింగ్ వాకింగ్ వచ్చే వాళ్లకి కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని క్రీడా మైదానం కోసం భూమి కేటాయించాలని కోరారు.

బాల్య మిత్రుడికి అండగా..

దండేపల్లి: మండలంలోని రెబ్బనపల్లికి చెందిన కుషనపల్లి రమేశ్ ఇబ్బందుల్లో ఉండటంతో, అతడితో రెబ్బనపల్లి ఉన్నత పాఠశాలలో 2000–01 ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు అండగా నిలిచారు. అతడి భార్య గంగజమున అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరగా, రూ.20వేల ఆర్థిక సాయం చేశారు. పరిస్థితి విషమించి ఆమె ఇటీవలే మరణించింది. మిత్రులంతా కలిసి, మళ్లీ రూ.21వేలు జమ చేసి, వాటిని అతడి కూతురు లాస్య పేరున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. బాండ్‌ను మంగళవారం రమేష్‌కు అందించారు. కార్యక్రమంలో సుధాకర్, శ్రీనివాస్, మల్లేష్, రమేష్, నాగవర్మ, రాజన్న పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

జన్నారం: గల్ఫ్ కార్మికుల సంక్షేమ సంఘం రోటిగూడ గ్రామ నూతన కార్యవర్గాన్ని మంగళవారం నియమించినట్లు సంఘ బాధ్యులు సేపూరి గోపాల్, నగేశ్‌లు తెలిపారు. అధ్యక్షుడిగా పాలాజీ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ఉప్పు రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్లేశ్, ప్రధాన కార్యదర్శిగా తిరుపతి, కోశాధికారిగా లవన్‌కుమార్, కార్యదర్శులు మల్లేశ్, గట్టయ్య, నరేశ్, అధికార ప్రతినిధిగా మల్లేశ్, తదితరులు నియామకం అయ్యారు.

నేడు కుల సంఘాల సభ్యులతో సమావేశం

చెన్నూర్: పట్టణంలోని జగన్నాథాలయంలో బుధవారం ఉదయం 11గంటలకు కుల సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు రామజన్మ భూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ సంయోజక్ నడిపల్లి లక్ష్మణ్‌రావు, సహ సంయోజక్ మంచాల రాజబాపు తెలిపారు. ఈ నెల 22న అయోధ్యలో బలరాముని ప్రాణ ప్రతిష్ఠ పురస్కరించుకొని సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బలరాముని ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా జగన్నాథాలయం ఆవరణలో సుమారు రెండు వేల మందితో రామభజన కార్యక్రమాన్ని నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అర్చక దంపతులకు సన్మానం

చెన్నూర్: పట్టణంలోని జగన్నాథాలయ ప్రధాన అర్చకులు దామెర మోహనాచార్యులు, అజయ్‌చార్యుల దంపతులను ధర్మకర్త మండలి సభ్యుడు నడిపల్లి లక్ష్మణ్‌రావు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బెల్లంకొండ కరుణసాగర్‌రావు, కట్ల శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబురం..!



మందమర్రిరూరల్: ముగ్గు వేస్తున్న యువతి



మేదరిపేటలో నోముల్లో పాల్గొన్న మహిళలు



నోములతో వాసవీ వనిత క్లబ్ సభ్యులు



దండేపల్లి: ఇంటి ముంగిట ముగ్గు వేస్తూ...

భీమారం/దండేపల్లి/జన్నారం/నెన్నెల/బెల్లంపల్లిరూరల్/కోటపల్లి/బెల్లంపల్లి/చెన్నూర్/కాసిపేట/మంచిర్యాలరూరల్(హాజీపూర్)/మంచిర్యాల టౌన్/వేమనపల్లి/మందమర్రిరూరల్: జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి వేడుకలు అంబురాన్నంటాయి. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్య రాశులు ఇంటికి చేరిన తర్వాత వచ్చే తొలి పండుగ కావడంతో ప్రజలు భక్తి ప్రపత్తులతో సంబరాలు జరుపుకున్నారు. భోగి పండుగ మొదలు సంక్రాంతి, కనుమ పండుగలను గ్రామగ్రామాన వైభవంగా జరుపుకున్నారు. సోమ, మంగళవారాల్లో చిన్నారుల నుంచి మొదలు పెద్దల వరకు వారి నివాస గృహాల్లో పండుగవేళ ఆనందోత్సాహాలతో గడిపారు. మహిళలు, యువతులు వారి ఇళ్ల లోగిళ్ల ముందు చూడముచ్చటైన అందమైన రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. చిన్నారులు, యువకులు అంతా కూడా మైదానాలు, భవనాలపై పోటాపోటీగా పతంగులను ఎగురవేస్తూ సంతోషంగా గడిపారు. మంగళవారం మహిళలు ఒకరికొకరు ఆలయాలు, ఇళ్లలోకి వెళ్లి సంక్రాంతి నోముల సందర్భంగా ముత్తైదువలు, తోటి మహిళలకు, చిన్నారుల కాళ్లకు పసుపు పారాణిగా పెడుతూ సంక్రాంతి నోముల్లో భాగంగా వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. గడిచిన ఐదారేళ్ల నుంచి కనుమరుగైన గంగిరెద్దులు ఈ సారి ఇళ్ల ముంగిళ్ల ముందు ప్రజలకు దర్శన మిచ్చి కనువిందు చేశాయి. మహిళలు గంగిరెద్దుకు హారతిచ్చి పూజలు చేశారు. కూడళ్లలో గంగిరెద్దులు చేసిన విన్యాసాలు ఎంతగానో అలరించాయి. హరిలో రంగ హరి అని వీధుల్లో తిరిగే హరిదాసుల జాడ కానరాలేదు. బంధుమిత్రుల రాకతో పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంది.



బెల్లంపల్లి: షాపు వద్దకు తీసుకొచ్చిన గంగిరెద్దు



పెద్దంపేటలో వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటున్న మహిళలు



భీమారంలో నోములు పంచుతున్న మహిళలు



బెల్లంపల్లి: ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళ



సోమగూడెంలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు



దండేపల్లి: ఇంటి ముందు ముగ్గు వేస్తూ...



చెన్నూర్‌లో ముగ్గు వేస్తున్న చిన్నారులు



భీమారం: ముగ్గు వేస్తున్న మహిళ

అట్టహాసంగా ముగ్గులు, కబడ్డీ పోటీలు

తాండూర్: సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని మండలంలో ముగ్గులు, కబడ్డీ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. తాండూర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు మండలస్థాయి ముగ్గుల పోటీలు జరిగాయి. తాండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణంలో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు మహిళల నుంచి విశేష స్పందన లభించింది. పోటా పోటీగా మహిళలు ముగ్గులు వేసి అలరించారు. యువకులు కబడ్డీ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని సత్తా చాటారు.

విజేతలు వీరే ...

ముగ్గుల పోటీల్లో పలువురు మహిళలు ప్రతిభ చాటారు. ఈ పోటీల్లో పెద్దబోయిన సంధ్య(ప్రథమ బహుమతి) 26 ఇంచుల స్మార్ట్ టీవీని, కొల్లూరి మౌనిక (ద్వితీయ బహుమతి) మిక్సర్ గ్రైండర్, ముడి మడుగుల శ్రావణి (తృతీయ బహుమతి) హోమ్ థియేటర్, ఎస్.అక్షయ (చతుర్థ బహుమతి) టేబుల్ ఫ్యాన్‌ను గెలుచుకున్నారు. వీరితో పాటు ముగ్గుల పోటీలో పాల్గొన్న 75మందికి కన్సోలేషన్ బహుమతుల కింద హాట్ బాక్సులను అందుకున్నారు. కబడ్డీ పోటీల్లో తంగళ్లపల్లి గ్రామ టీమ్ ప్రథమ బహుమతిని, తాండూర్ గ్రామ టీమ్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు నగదును ప్రదానం చేశారు. ముగ్గులు, కబడ్డీ పోటీల విజేతలకు తాండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ ఈసా, ఎంపీటీసీ సిరంగి శంకర్ బహుమతులను అందజేశారు. మహిళలు, యువకులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



బహుమతి అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జిల్లా కేంద్రంలో...

మంచిర్యాలటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ నాయకులు కొండ శేఖర్, ఓయూ జేఏసీ చిప్పకుర్తి రాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. మహిళలు ఒక్క దగ్గర చేరి పోటీల్లో పాల్గొనడం ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని, త్వరలోనే ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు అమలు చేస్తుందని తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో 5వ వార్డు ఇన్‌చార్జి రేగుంట రమేష్, వార్డు అధ్యక్షుడు గాండ్ల సాంబయ్య, దొంతమల్ల శివ, చొప్పరి రామస్వామి, సందీప్, ఆవునూరి రవి, ప్రమోద్, మల్లేష్, పవన్‌కళ్యాణ్, న్యాయ నిర్ణేతలుగా పుట్ట లావణ్య, బొమ్మిడి రాధిక పాల్గొన్నారు.



బహుమతి ప్రదానం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

జన్నారంలో పతంగులు, ముగ్గుల పోటీలు

జన్నారం: సంక్రాంతిని పురస్కరించుకుని సోమవారం జన్నారం మండలంలో పొనకల్‌లో ఐద్వా మహిళ సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ రాజన్న, పోతు శంకర్‌ల స్మారకార్థం ముగ్గుల పోటీలు నిర్వహించారు. 120మంది మహిళలు పోటీల్లో పాల్గొన్నారు. పోటీల సందర్భంగా రేలారే రేలా సింగర్ శిరీష పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. చిలువేరు నిరోష మొదటి బహుమతి, తిరుమల ద్వితీయ బహుమతి, సూరనేని వనిత తృతీయ బహుమతి గెలుచుకున్నారు. గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన జెడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పూర్వికుల నుంచి వస్తున్న పండుగలకు మరింత శోభను తెచ్చేలా, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో పురుషులకు పతంగుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ఎస్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు సోహెల్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొనకల్ సర్పంచ్ జక్కు భూమేష్, ఐద్వా అధ్యక్షురాలు పోతు విజయ, స్థానిక నాయకులు మధుసూదన్‌రావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న జెడ్పీటీసీ

వాలీబాల్ టోర్నీ విజేత చిత్తాపూర్



విజేత జట్టుతో ఎస్సై శ్యాంపటేల్, నిర్వాహకులు



టోర్నమెంట్ ప్రారంభిస్తున్న ఎంపీటీసీ

నెన్నెల: సంక్రాంతి పండుగ సందర్భంగా కోణంపేటలో యూత్ ఆధ్వర్యంలో కంకణాల వెంకన్న జ్ఞాపకార్థంగా మంగళవారం నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ విజేతగా చిత్తాపూర్ జట్టు నిలిచింది. ద్వితీయ స్థానంలో జోగాపూర్ జట్టు, తృతీయ స్థానంలో దమ్మిరెడ్డిపేట జట్టు విజయం సాధించాయి. ఈ టోర్నీలో 20జట్లు పాల్గొన్నాయి. విజేత జట్టుకు రూ.5వేలు, రన్నరప్‌కు రూ.3,500, తృతీయ జట్టుకు రూ.1500నగదుతో పాటు షీల్డ్‌లను ఎస్సై శ్యాంపటేల్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నేతరి స్వామితో కలిసి అందజేశారు. నిర్వాహకులు రాంటెంకి శ్రీనివాస్, సునార్కర్ శంకర్, నాయకులు బాపురెడ్డి, గట్టు బానేష్, ప్రతాప్‌రెడ్డి, మొండన్న, సతీష్, రాఘవేంద్ర, పీఈటీలు ప్రవీణ్, సాయిలు పాల్గొన్నారు.

వేమనపల్లిలో టోర్నమెంట్ ప్రారంభం

వేమనపల్లి: మండల కేంద్రానికి చెందిన దివంగత బోరుకుటి రవి స్మారక వాలీబాల్ టోర్నమెంట్‌ను మాజీ జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఆర్.సంతోష్‌కుమార్ ప్రారంభించారు. ఆసక్తి కలిగిన యువకులు పాల్గొని తమ ప్రతిభను నిరూపించేందుకు సరైన వేదిక అన్నారు. మొదటి బహుమతిగా రూ.12,500, ద్వితీయ బహుమతి రూ.6,500 ఆర్థికసాయం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాబీర్‌అలీ, నీల్వాయి సర్పంచ్ మధు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య మాదిగ, మాజీ సర్పంచ్ తోకల రామచంద్రం, శేఖర్, పి.రాములు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

దండేపల్లి: మండలంలోని తాళ్లపేటలో సందెల శశాంక్ స్మారకార్థం నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంగళవారం బహుమతులు అందజేశారు. మొత్తం 8జట్లు పాల్గొనగా, విన్నర్‌గా రాంపూర్, రన్నరప్‌గా లింగాపూర్ జట్లు నిలిచాయి. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సతీష్, స్థానిక నాయకులు కాంతారావు, రవి, ముస్తఫా, షరీఫ్, సాధిక్, సల్లు, శ్రీధర్, గంగన్న, సోహైల్, టోర్నమెంట్ నిర్వాహకుడు వంశీ, క్రీడాకారులు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం..

తాళ్లపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో 'కంది నరేష్-సందెల శశాంక్' మెమోరియల్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. పోటీల ప్రారంభంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

తాళ్లపేటలో ముగ్గుల పోటీలు

దండేపల్లి: మండలంలోని తాళ్లపేటలో సంక్రాంతిని పురస్కరించుకుని, స్థానిక శివగణేష్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన, పాల్గొన్న మహిళలకు బహుమతులు అందించారు. ఉపసర్పంచ్ పుట్టపాక తిరుపతి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి సతీష్, యూత్ అధ్యక్షుడు బానుచందర్, సభ్యులు రాజేందర్, రవీందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాత మంచిర్యాలలో క్రికెట్ టోర్నమెంట్

మంచిర్యాలటౌన్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాత మంచిర్యాలలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌లో పాతమంచిర్యాలకు చెందిన అంబేద్కర్ కాలనీ ఎల్లోవెల్స్ జట్టు, సావిత్రి బాయి పూలే కాలనీ బ్లూవెల్స్ జట్లు తలపడగా బ్లూవెల్స్ జట్టు గెలుపొందింది. గెలిచిన జట్టుకు గడ్డం అశోక్ రూ.5016 ప్రైస్‌మనీ ఇవ్వగా, కుంటాల శంకర్ బీఆర్ అంబేద్కర్ ఫొటోతో కూడిన విన్నర్ ట్రోఫీ, రన్నర్ ట్రోఫీ, బెస్ట్ బౌలర్ 3 ట్రోఫీలు, బెస్ట్ రన్నర్ 3 ట్రోఫీలు, మ్యాన్‌ఆఫ్‌దీ సిరిస్ ట్రోఫీల బహుమతులు అందజేశారు. ఇరు జట్ల సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజుల్లో మరింత ప్రతిభను కనబరుస్తూ జిల్లా స్థాయికి ఎదగాలని, ఎలాంటి ఆర్థిక సాయం కావాలన్నా, మాకు తోచిన సాయం చేస్తామని వారు తెలిపారు.



విన్నర్ కప్‌తో బ్లూవెల్స్ జట్టు

క్రికెట్ మ్యాచ్‌లో విన్నర్ ఎలెవన్ జట్టు

చెన్నూర్: క్రీడలతో మానసికోల్లాసం సంతరించుకుంటుందని మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ మూల రాజిరెడ్డి అన్నారు. స్థానిక జెండావాడ మైదానంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన కమ్మల రాజేశ్ స్మారక మున్సిపల్ స్థాయి క్రికెట్ పోటీలు ముగిశాయి. పోటీల్లో 20జట్లు పాల్గొన్నాయి. మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విన్నర్ ఎలెవన్ జట్టు విజయం సాధించింది. గెలుపొందిన విజేతలకు మూల రాజిరెడ్డి ట్రోఫీని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెన్న సూర్యనారాయణ, చెన్నూరి శ్రీధర్, పెద్దింటి శ్రీనివాస్, విజయ్ పాల్గొన్నారు.



చెన్నూర్: ట్రోఫీ అందజేస్తున్న మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్

విచారణ పకడ్బందీగా చేపట్టాలి

జన్నారం: గొర్రెల పెంపకం దారులకు న్యాయం జరిగేలా చూడాలని యాదవ సంఘం మండలాధ్యక్షుడు మల్లేశ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గొర్రెల పంపిణీలో అవకతవకలు జరిగాయని, పకడ్బందీగా విచారణ జరిపించాలన్నారు.

గొల్లకురుమలను ఆదుకోవాలి

దండేపల్లి: గొల్లకురుమలను ప్రభుత్వం ఆదుకోవాలని యాదవ యూత్ నాయకుడు అంజన్న యాదవ్ డిమాండ్ చేశారు. తహసీల్దార్ సంధ్యారాణికి వినతిపత్రం అందించారు.



రాములోరి అక్షింతలు పంపిణీ

దండేపల్లి/తాండూర్/లక్సెట్టిపేట: అయోధ్య నుంచి వచ్చిన రాముడి అక్షింతలను మంగళవారం పల్లకిలో ఊరేగించారు. నృత్యాలు, మంగళహారతుల మధ్య శోభాయాత్రతో ఆలయాలకెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతనం ఇంటింటా పంచిపెట్టారు. అర్చకులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

